క్లుప్తంగా

శివకామేశ్వర స్వామికి అన్నాభిషేకం


అన్నాభిషేకం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో శివకామేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామివారికి అన్నాభిషేకం జరిగింది. ఆలయ అర్చకులు, షిర్డీ సాయిసేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు సైకిళ్ల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద అనురాగ నిలయంలో చదువుకుంటున్న అనాథ పిల్లలకు పలువురు దాతలు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. పిల్లలను ప్రోత్సహించే క్రమంలో మధు మెడికల్ హాల్(పొందూరు), కృష్ణమూర్తి, అధికార్ల బలరామ కృష్ణారావు(రిటైర్డ్ హెచ్ఎం), నవీన, చంద్ర (కెనడా) సైకిళ్లు అందించేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవత్వంతో స్పందించి అనాథల విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. దాతలు సాయం చేయాలనుకుంటే 63020 44307 నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అనురాగ నిలయం కమిటీ సభ్యులు సి.వి.ఎస్.మూర్తి, సి.పద్మావతి, కసుగుల దుర్గా శ్రీనివాస్, నిక్కు అప్పన్న, పోలుమహంతి వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో పట్టణ ఎస్ఐ-2గా వెంకటరావు



శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2గా వి.వెంకటరావు గురువారం ఉదయం విధుల్లో చేరారు. ఇంతకుముందు ఈయన శ్రీకాకుళం ట్రాఫిక్ పీఎస్, డీసీఆర్‌బీలో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. ఎం.ప్రవల్లిక స్థానంలో సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి చేరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


రాజేష్ హత్యను ఖండిస్తూ నినాదాలు చేస్తున్న శిష్టకరణ సంఘ నేతలు

అరసవల్లి: అరసవల్లిలో సదాశివుని రాజేష్‌ను హత్యచేసిన ఇసుక దందా నిందితులను కఠినంగా శిక్షించాలని ఆలిండియా శిష్టకరణ సంఘ అధ్యక్షుడు డి.వి.కృష్ణారావు, ఏపీ శిష్టకరణ సంఘ అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. అరసవల్లిలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా బాధ్యతగా అడ్డగించి అడిగిన రాజేష్‌ను అన్యాయంగా పొట్టనపెట్టుకున్నారని.. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శిష్టకరణ జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాసరావు, జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, గోకుల్ విజయ్, డబ్బీరు వెంకటరావు, చిట్టిదాసు, శ్రీరామ్‌కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

షిర్డీసాయికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

శ్రీకాకుళం కల్చరల్: జెడ్పీ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలో షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం అభిషేకాలు, హారతులతో పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెండు ప్రదేశాల్లో చోరీ

గార: మండలంలో బుధవారం రాత్రి రెండు ప్రదేశాల్లో దొంగతనం జరిగింది. శ్రీకూర్మం పంచాయతీ ఎస్.మత్స్యలేశం రైతు భరోసా కేంద్రంలోని టీవీని దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం ఆర్బీకే సిబ్బంది విధులకు హాజరైన సమయంలో చోరీ గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అదేవిధంగా దీపావళి జంక్షన్ సమీపంలో సాందీపని విద్యాలయంలో ప్రొజెక్టర్, కంప్యూటర్ సిస్టమ్, ఆడియో సిస్టమ్‌ను గది కిటికీ ఊచలు తొలగించి ఎత్తుకెళ్లారు. సమీపంలోని సీసీ టీవీ కెమెరాలకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిసింది. దొంగతనాలపై దర్యాప్తు వేగవంతం చేశామని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు తెలిపారు.

కోట్లాది కుటుంబాల్లో సంక్షేమ వెలుగులు

- అర్హులందరికీ పథకాల వర్తింపు
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం జి.సిగడాం సచివాలయం పరిధిలోని సాయిరాం కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాలను గుర్తించి అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం జగన్ ధ్యేయమన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నామని, ఇందు కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావిస్తూ జగనన్న పాలన సాగిస్తున్నారని చెప్పారు. అనంతరం స్థానిక సమస్యలను పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నాయన సింహాచలం, మహదాస్యం నారాయణరావు, ముద్దాడ గౌరీ, పనస తులసీ, మజ్జి రమణ, సువ్వాడ చండీ ప్రసాద్, తొండ్రోతు సురేష్, పిన్నింటి రామినాయుడు, కీర్తి సత్యం, అలపన శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ మామిడి బలరాం, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, శ్రీనివాసరావు, సర్పంచులు భూపతి మామిడి శ్రీనివాసరావు, సురేషకుమార్, తొత్తడి రామారావు, పేడాడ శ్రీరామమూర్తి, బొల్లా జనార్దనరావు, వాన వెంకటరమణ, చందక సతీష్, మండల మహిళా మస్వీనర్ కంది రమాదేవి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు వాన ప్రమీల, జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, బుడారి లక్ష్మణరావు ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈలు మహదాస్యం రమేష్, బగాది భాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, సాహు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దకొడుకులా..



నా వయస్సు 85 ఏళ్లు. నాకు ఎవరూ లేరు. జగన్‌బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మంజూరు చేసి ఆదుకున్నారు. పెద్దకొడుకులా ఆదుకుంటున్న జగన్ బాబు పాలన చాలా బాగుంది.

– గాలి తవిటమ్మ, జి.సిగడాం

వృద్ధులకు ఆసరా..



నాకు 90 ఏళ్లు. నా భర్తకు 98 ఏళ్లు. వృద్ధాప్యంలో ఉన్న మమ్మల్ని జగన్‌బాబు ఆదుకుంటున్నారు. ఎటువంటి ఆధారం లేని వృద్ధులకు ప్రభుత్వ పథకాలు ఆసరాగా ఆదుకుంటున్నాయి.

– వి.లక్ష్మమ్మ, జి.సిగడాం

శరవేగంగా తోటపల్లి పనులు


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: తోటపల్లి పెండింగ్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. రణస్థలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం తోటపల్లి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటపల్లి కాలువలో చిన్న చిన్న భూ సేకరణ సమస్యల వల్ల శివారు రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదని చెప్పారు. రణస్థలం, బొంతుపేట, పైడిభీమవరం పరిధిలో పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించి, జూలైలో లావేరు, రణస్థలం, జి.సిగడాం రైతులకు పూర్తి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్‌డీసీ జయదేవి, తోటపల్లి ఈఈ ఆర్.రామచంద్రరావు, డీఈ పి.హరిప్రసాద్, జేఈ కె.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కాలువ నిర్మాణానికి చర్యలు


ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలోని ఎస్సీకాలనీలో సీసీ కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు విన్నవించారు. తక్షణమే కాలువ పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మికి ఆదేశించడంతో గురువారం ఆమె కాలనీల్లో పర్యటించారు. కాలువ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ముద్దాడ గౌరీ, పనస తులసీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన


మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్నారని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఇబ్రహింబాద్‌లో గురువారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమ పథకాలు అమలు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతి సాధించారని, ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.2.55 కోట్ల మేర గ్రామస్తులు ప్రయోజనం పొందారని వివరించారు. ప్రతిఒక్కరూ జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు మురళీధర్‌బాబు, ఎంపీటీసీ సూర వెంకటరమణ, నాయకులు సూర అప్పారావు, సీపాన ఎర్రన్నాయుడు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి కృషి


ఐ.వి.రమణమూర్తి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నగర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఐ.వి రమణమూర్తి తెలిపారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీపై వచ్చిన ఆయన గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, కలెక్టర్, కమిషనర్ ఆదేశాలను పాటిస్తూ ప్రజలకు సేవలందిస్తానన్నారు. పాలకొండ రోడ్డు విస్తరణ సమస్య పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. నూతనంగా భవనాలు నిర్మించాలనుకునేవారు తప్పనిసరిగా ప్లాన్‌లు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బందితో సమన్వయంగా మెలిగి ముందుకు సాగుతానన్నారు. కాగా, టీపీఓగా ఉమామహేశ్వరరావు విధుల్లో చేరారు.

కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేయండి


పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ రాధిక

కోటబొమ్మాళి : జాతీయ రహదారిపై మొక్కల సంరక్షణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు నోటీసు జారీ చేయాలని ఎస్పీ రాధిక టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు. గురువారం కోటబొమ్మాళి పోలీసుస్టేషన్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల నిర్వహణ పేరిట రోడ్డు మధ్యలో ట్రాఫిక్ నిరోధకాలను పెడుతూ వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని చెప్పారు. అనంతరం కేసులపై పోలీసు అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో సీఐ సూర్యచంద్రమౌళి, ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాలు

కొత్తూరు: రైతులకు ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వరి విత్తనాలను వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు కోరారు. కర్లెమ్మ రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులతో మహసింగిగూడ గిరిజన గ్రామంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. వరి విత్తనాల కోసం ఆర్‌బీకేలకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కర్లెమ్మ ఆర్‌బీకే పరిధిలో 525 మంది రైతులకు రైతు భరోసా పథకం కింద రూ.5,500 చొప్పున జమ చేసినట్లు చెప్పారు. భూయజమాని మృతి చెందితే.. భార్య పేరున ఆ భూమిని నమోదు చేస్తే రైతు భరోసా మంజూరవుతుందన్నారు.

పాఠశాలలకు జగనన్న విద్యాకానుకలు


కిట్లను తరలిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలం పరిధిలో అన్ని పాఠశాలలకు జగనన్న విద్యాకానుకలను వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఈ నెల 12న పాఠశాలల పునఃప్రారంభం నాడు విద్యార్థులకు కానుకలు అందజేస్తామని ఎంఈఓ అరసాడ రవి గురువారం తెలిపారు. ఇప్పటికే అన్ని విద్యాలయాలకు ఉపాధ్యాయుల ద్వారా కిట్లు చేరవేశామని చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: బలగ శాఖా గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సీజనల్ వ్యాధులపై కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వార్డు హెల్త్ సెక్రటరీ ఉషారాణి, చిరంజీవిలు అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేను, సహాయకురాలు కె.అనిత పాల్గొన్నారు.

విద్యార్థులకు పాటల పోటీలు


పాటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

లావేరు: మురపాక శాఖా గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటపాటలతో మనసుకు ఉల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం రిసోర్సు పర్సన్ పి.షణ్ముఖరావు విద్యార్థులకు నీతికథలు, మహనీయుల జీవిత చరిత్రలు వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


జేసీకి వినతిపత్రం అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇప్పిలి నారాయణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు తవిటన్న, రాణాప్రతాప్ కోరారు. ఈ మేరకు గురువారం జేసీ నవీన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఇప్పటికే పలుమార్లు ఉద్యమాలు చేశామని, మరోసారి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఉద్యమానికి సిద్ధం కానున్నామని, అందుకు అధికారులు సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న ఏపీ పీజీ సెట్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఏపీ పీజీసెట్-2023 పరీక్షలు ఆన్‌లైన్ పద్ధతిలో కొనసాగుతున్నాయి. ఈ నెల 5వ తేదీన ప్రారంభమైన పరీక్షలు ఈ నెల 10తో ముగియనున్నాయి. జిల్లాలో రెండు ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తుండగా, గురువారం ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మూడు షిఫ్టుల్లో పరీక్షలు జరగ్గా, మొదటి షిఫ్టులో 127కి 119, రెండు షిఫ్టులో 57కి 55, మూడో షిఫ్టులో 54కి 50 మంది హాజరయ్యారు. చిలకపాలెం శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజీలో ఒక షిఫ్టులో పరీక్ష జరగ్గా 190కి 171 మంది హాజరయ్యారు. పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులు పర్యవేక్షించారు.

ఆర్టీసీ ద్వారా లాజిస్టిక్ సేవలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజారవాణా అధికారి విజయ్‌కుమార్, తదితరులు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్‌ఆర్టీసీ ద్వారా అందిస్తున్న లాజిస్టిక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం షిప్‌మంత్ర వెబ్‌పోర్టల్ కరపత్రాలను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవల ద్వారా పార్శిళ్లను శ్రీకాకుళం నుంచి సమీపంలో ఉన్న విజయనగరం, విశాఖపట్నంతోపాటు రాజమహేంద్రవరం(రాజమండ్రి), కాకినాడ, విజయవాడ, తిరుపతి తదితర నగరాలకు తక్కువ వ్యవధిలో అతి తక్కువ ధరకే డోర్ పికప్, డోర్ డెలివరీ సౌలభ్యం పొందవచ్చునన్నారు.

ఉదయం 10 నుంచి 6 వరకు వరకు..

లాజిస్టిక్స్ సౌలభ్యం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వినియోగదారులు ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా పార్శిళ్లను బుకింగ్ చేసుకోవచ్చన్నారు. పికప్, డెలివరీ మాత్రం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఉంటుందని, ముమ్ముందు ఈ సమయాన్ని పెంచే ఆలోచన చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న తర్వాత సంబంధిత సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పార్శిల్ తీసుకువెళ్లి నిర్దేశిత చిరునామా వద్ద డోర్ డెలివరీ చేస్తారన్నారు. ఇందుకు షిప్ మంత్ర సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు.

సేవలు పొందాలంటే..

లాజిస్టిక్ సేవలను షిప్‌మంత్ర.కామ్ లేదా ఏపీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్.ఇన్ వెబ్ సైట్ ద్వారా డోర్ డెలివరీ, పికప్ సదుపాయం పొందవచ్చన్నారు. సెల్‌ఫోన్ నంబరు, సరుకుల వివరాలు, చిరునామా, పంపించాల్సిన చిరునామా, గుర్తింపు కార్డు వివరాలను నమోదు చేయాలన్నారు. అనంతరం తమ సిబ్బంది అక్కడికి చేరుకుని ప్యాకింగ్ చేసి సరుకులను/వస్తువులను తీసుకెళ్తారని చెప్పారు. సరుకులకు బీమా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. గమ్య స్థానానికి సురక్షితంగా చేరుస్తామని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షిప్‌మంత్ర మేనేజింగ్ డైరక్టర్ దినేష్, ఎస్‌ఈసీ రీజియన్ కమర్షియల్ మేనేజర్ దివ్య, శ్రీకాకుళం 1, 2వ డిపో మేనేజర్లు కె.మాధవ్, కేఎస్ఆర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) వి.రమేష్, ఎ.గంగరాజు, డీఎంఈ ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన, ఎరువుల చట్టాలపై అవగాహన అవసరం


వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జేడీ కృపదాస్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలకు సంబంధించిన చట్టాలపై ప్రతిఒక్క అధికారి అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వి.డి.వి కృపదాస్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో ఓ ప్రవేటు హోటల్‌లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం జిల్లాల వ్యవసాయాధికారులతో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన లేకుంటే రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించడంలో విఫలమయ్యే అవకాశం ఉందన్నారు. కొన్ని కంపెనీలు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మార్కెట్‌కు తరలించే అవకాశముందని, దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఉత్పత్తులు అందించేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆశయానికి తగినట్లుగా నాణ్యత ప్రమాణాలు పాటించేలా క్వాలిటీ కంట్రోల్ అధికారులు చొరవ చూపాలన్నారు. నాణ్యత పాటించని కంపెనీలపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారులు కె.శ్రీధర్, ఏడీఏలు, ఏఓలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు అన్నారు. మోదీ తొమ్మిదేళ్ల పాలన, పేదల సంక్షేమం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా గురువారం శ్రీకాకుళంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ సారథ్యంలో అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. కార్యకర్మంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి, నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, చింతపల్లి దుర్గారావు గాంధీ, గంగు శ్రీదేవి, పూడి బాలాదిత్య, రావాడ పురుషోత్తం, శిమ్మ రాజారావు, సాధు మల్లేశ్వరరావు, గురువు రేవతి, బలగ సింహాద్రి, ఆరంగి సతీష్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడపొద్దు


డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

గార: మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు అన్నారు. మండలంలోని శ్రీకూర్మం జంక్షన్, బోరవానిపేట సమీపంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. నలుగురు మద్యం తాగి ఉన్నట్టు గుర్తించి కేసు నమోదు చేశారు. వాహనాలు అతి వేగంగా నడిపినా, మద్యం తాగి ఉన్నా, లైసెన్సు లేకుండా డ్రైవ్ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.